క్లుప్తంగా

కలెక్టర్‌కు పీవీఎల్ శుభాకాంక్షలు



కలెక్టర్ ప్రశాంతితో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

కాళ్ల: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ రవిచంద్రన్‌లకు డి సి సి బి చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ పరిపాలనలో ప్రజలకు ప్రత్యేక సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వీరి వెంట జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యుడు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, సాగిరాజు హరి వర్మ తదితరులు పాల్గొన్నారు.

మాలవానితిప్పలో ప్రత్యేక హోమాలు



మాలవానితిప్పలో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల: కొత్త ఏడాదిలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పిస్తూ మాలవానితిప్ప గ్రామంలో ఆదివారం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. మాలవానితిప్ప గ్రామంలో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి మందిరం వద్ద గ్రామ సర్పంచ్ సాగిరాజు సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు జరిపించారు. వేదమంత్రాలు నడుమ ప్రధాన అర్చకులతో హోమాలు కార్యక్రమాలు ఎంతో వైభవంగా చేశారు.

ఎయిర్‌స్ట్రిప్ మహిళా వాకర్స్ సేవలు అభినందనీయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎయిర్‌స్ట్రిప్ మహిళా వాకర్స్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మహిళా వాకర్స్ అధ్యక్షురాలు వనచర్ల విజయలక్ష్మిచే ఆదివారం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఆమె మాట్లాడుతూ సేవా భావంతో మరిన్ని సేవలు అందిస్తామన్నారు. పార్వతి, కనకదుర్గ, ప్రభావతి, రామకృష్ణ, రామ్మోహన్‌రావు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తణుకు అర్బన్: ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులంతా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని డీఈవో ఆర్.వెంకటరమణ అన్నారు. తణుకులో ఆదివారం ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి అయినపర్తి రాజగోపాల్, జిల్లా కార్యదర్శి వేంద్ర రామమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం వీరభద్రరావు, రాష్ట్ర కౌన్సిలర్ కోట రామప్రసాద్, తణుకు మండల నాయకులు ఎస్.జయరాజు, ఇంటి ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల అందజేత

తణుకు టౌన్: తణుకు రూరల్ మండలం వేల్పూరులో పేదల ఇళ్ల స్థలాల కోసం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన భౌతిక హద్దులను ఏర్పాటు చేసి వారికి పట్టాలను అందజేశారు. వేల్పూరులోని కావలిపురం రోడ్డులోని లేఅవుట్‌లో ఆదివారం మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వారి స్థలాలకు సంబంధించిన హద్దులను చూపించి, పట్టాలను అందజేశారు. ఈసందర్భంగా పోలేపల్లి వెంకటప్రసాద్ మాట్లాడుతూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. ఈకార్యక్రమంలో వేల్పూరు సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, వైస్ ఎంపీపీ ఐకొట్టి శేషకుమారి, ఎంపీటీసీలు చంద్రు శ్యామలా రత్నకుమారి, రెడ్డి హైమా, విజయ దుర్గ, కత్తుల జస్పాల్, పంచాయతీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పొడిగించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పొడిగించాలని కోరుతూ బ్యాక్ వర్డ్ అండ్ మైనార్టీస్ కమ్యూనిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (బామ్‌సెఫ్) నాయకులు ఆదివారం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నివాసం వద్ద ఆయనకు వినతిపత్రం అందజేశారు. బామ్‌సెఫ్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఏపీ శాసన సభ 2013 జనవరిలో చట్టాన్ని ఆమోదించిందని తెలిపారు. సబ్ ప్లాన్‌లో భాగంగా జనాభా ప్రాతిపదికపై ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో 15.7 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. పదేళ్ల కాల పరిమితి రానున్న మార్చినెలలో ముగుస్తున్నందున చట్టాన్ని పొడిగించాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఝాన్సీ, శ్రీలక్ష్మి, పుష్పరాజు, చంద్రరావు, నాగరాట్నాలు, రాజశేఖర్, ఏసురత్నం, వీర్రాజు, రమేష్, నానిబాబు పాల్గొన్నారు. అనంతరం కొట్టు సత్యనారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



భీమవరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీఎంఎస్ చైర్మన్ వెంకటస్వామి



పెదఅమిరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు



చెరుకువాడలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ సాంబశివరావు

సాక్షి, భీమవరం: నూతన సంవత్సరం సందర్భంగా భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సందడిగా మారింది. ఉదయం నుంచి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ తనకు వివిధ రూపాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినవారందరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజల్లో వెలుగులు నింపాలని, వారంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటునట్లు తెలిపారు.

కాళ్లలో..

కాళ్ల: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రముఖ నాయకులను కలుస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రధానంగా పెదఅమిరం గ్రామంలో డీసీసీబీ చైర్మన్ నరసింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజులను నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున కలిసి పూల బొకేలు, నోట్ బుక్స్, పెన్నులు, కేకులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మనకు అందిస్తున్న సంక్షేమ పాలనలో మరో ఏడాది కూడా దేవుని దయ మనతో ఉంటుందన్నారు.

ఉండిలో..

ఉండి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉండి వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద ఎత్తున పెదఅమిరంలోని పార్టీ కార్యాలయానికి వెళ్లి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇదుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, రణస్తుల మహంకాళి, మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు పాల్గొన్నారు. అలాగే చెరుకువాడలో సర్పంచ్ కొండవేటి సాంబశివరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీబీసీఎన్‌సీ పాస్టర్లు ఎస్ జార్జ్‌ముల్లర్ ప్రార్థనలు చేయగా సర్పంచ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కొండవేటి సత్తిబాబు, కార్యదర్శి కె.గోపాలకృష్ణ, వీఆర్వో ఎస్.చిన్నారావు, డి.పౌలు, బి.నాగన్న పాల్గొన్నారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అందరికి పంచారు. ఆయనను అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, అభిమానులు స్వయంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆకివీడులో..

ఆకివీడు: మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను పలువురు ఆదివారం తెలిపారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ జామి హైమావతి, జెడ్పీటీసీ సభ్యుడు ఎండగండి శ్రీను, ఎంపీపీ కట్టరి జయలక్ష్మిలకు పుష్పగుచ్ఛాలు అందజేసి పలువురు అధికారులు ఉపాధ్యాయులు నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



భీమవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజుకు పుష్పగుచ్ఛాలను అందిస్తున్న దృశ్యం



ఆకివీడు జెడ్పీటీసీ సభ్యుడు ఎండగండి శీనుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న అభిమానులు నాయకులు.



ఆకివీడు ఎంపీపీ కటారి జయలక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న చిన్నమిల్లిపాడు సర్పంచ్ గురుదాసు సీత



నగర పంచాయతీ చైర్ పర్సన్ జామి హైమావతి ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక కథలకే అగ్రస్థానం



పెనుగొండ కథలు పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: స్థానికత ఆధారంగా వచ్చిన కథలు తెలుగు సాహిత్యంలో సుస్థిర స్థానంగా నిలిచాయని, మూర్తి రచించిన 'మా పెనుగొండ కథలు' సైతం మన్ననలు పొందుతాయని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల పాలకవర్గ సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కే రామచంద్రరాజు అన్నారు. ఎంఆర్‌వీ సత్యనారాయణ మూర్తి రచించిన మా పెనుగొండ కథలు పుస్తకావిష్కరణ చేసారు. కార్యక్రమంలో త్యాగరాజ గాన సభ అధ్యక్షురాలు డాక్టర్ కే అన్నపూర్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఆర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): పేరిచర్ల ఫౌండేషన్ ఆవిర్భావ వేడుకలను అధ్యక్షుడు పేరిచర్ల మురళీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని బృందావనం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దాల వెంకట రామారావు, నాయకులు యెగ్గిన నాగబాబు, కోనా హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పింఛన్ల పండుగ



ఆకివిడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



పెదకాపవరంలో పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కటారి జయలక్ష్మి



పెదఅమిరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కాళ్ల: పెంచిన పింఛన్లు అందుకుని కొత్త ఏడాదిలో పింఛన్ లబ్ధిదారులంతా సంబరాలు చేసుకుంటున్నారు. ఆదివారం ఉదయం నుంచి మండలంలో 21 గ్రామాల్లోని పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వలంటీర్లతో వేకువజామునే ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలో 8658 మంది పింఛన్దార్లు పింఛన్ పొందుతున్నారు.కొత్త ఏడాదిలో పింఛన్ సొమ్ము పెంచడమే కాకుండా 320 మందికి కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయి.

ఆకివీడులో..

ఆకివీడు: పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పింఛన్ల పథకాన్ని పెంచుతూ ఆదివారం రూ.2,750 వృద్ధులకు అందజేయడం చారిత్రాత్మకమని జయలక్ష్మి చెప్పారు. మండలంలోని పెంచిన పింఛన్ పథకాన్ని ఆదివారం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు వితంతువులు దివ్యాంగులు, ఇతర పింఛన్ దారులందరూ సుఖంగా జీవిస్తున్నారని ఆమె చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లో పింఛన్ మంజూరు చేస్తున్నారన్నారు. వలంటీర్లు తెల్లవారుజామునే వృద్ధుల ఇంటికి వెళ్లి అందజేయడంతో వృద్ధుల ఆనందానికి అవధుల్లే ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరునకుమారి, మండలంక జాన్ వెస్లీ, పాతపాటి శ్రీనివాసరాజు, కట్టారి రాము, కటారి కేశవరావు పాల్గొన్నారు. అలాగే ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని వార్డుల్లో పెంచిన పింఛన్ సొమ్మును వలంటీర్లు, అందజేస్తున్నారు. మాదివాడలోని సచివాలయం -3 పరిధిలో పెరిగిన పింఛన్ సొమ్మును నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు అంబటి రమేష్, కౌన్సిలర్లు మోటిపల్లి కుమారి నిమ్మల నాగు, గుండుగొలను సావిత్రి, ఎం.డి జక్కి తదితరులు అందజేశారు.

భీమవరంలో..

భీమవరం అర్బన్: మండలంలో 25 గ్రామాలలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర పెన్షన్ దారులకు ఆదివారం 65 శాతం పెన్షన్ నగదును పంపిణీ చేసినట్లు ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ రామచంద్ర ప్రభు ఆదివారం విలేకరులకు తెలిపారు. మొత్తం 10 వేల 619 మంది పెన్షన్ దారులు ఉండగా 65 శాతం పంపిణీ చేశామన్నారు. మండలంలో 333 మందికి నూతనంగా పింఛన్‌లు మంజూరయ్యాయని రామచంద్ర ప్రభు తెలిపారు.

పేకాడుతున్న ఎనిమిది మంది అరెస్ట్

పాలకోడేరు: ఓ ఇంట్లో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని వేంద్ర గ్రామంలో చింతపల్లి వారి వీధిలో కేతా శ్రీను ఇంట్లో పేకాడుతుండగా ఎస్సై సీహెచ్ఎస్ రామచంద్రరావు తన సిబ్బందితో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 19,350 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని సోమవారం భీమవరం కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై సిహెచ్ఎస్ రామచంద్రరావు తెలిపారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ఉండి: మండలంలోని చెరుకువాడ గ్రామంలోని అలుగులమ్మ గుడి వద్ద ఆదివారం నిర్వహిస్తున్న కోడిపందేలపై ఎస్సై కె.గంగాధరరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 26 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6200 నగదు, 4 కోళ్ళు, 2 కోడికత్తులు, 18 మోటార్‌సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పాలకొల్లులో...

పాలకొల్లు అర్బన్: మండలంలోని చింతపర్రులో ఆదివారం తెల్లవారు జామున కోడిపందేలు ఆడుతున్నారనే సమాచారం మేరకు పాలకొల్లు రూరల్ పోలీసులు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి ఒక కోడిపుంజు, ఒక కోడికత్తి, రూ.5 వేల నగదు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కె శ్రీనివాసరావు తెలిపారు.

చర్చిల్లో న్యూ ఇయర్ ప్రార్థనలు



ఎన్నార్పీ అగ్రహారంలోని ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో కొవ్వొత్తుల వెలుగులో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

ఉండి: మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం ట్రినిటీ లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో తెల్లవార్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కొత్త యేడాది ప్రారంభ సమయంలో కొవ్వత్తుల వెలుగులో ప్రత్యేక ప్రార్థనలతో నూతన సంవత్సరాలనికి ఆహ్వానం పలికారు. మండలంలోని లూథరన్, సీబీసీఎన్‌సీ, పెంతుకోస్తు, ఆర్‌సీఎం,బైబిల్ మిషన్ తదితర సంస్థల ఆధ్వర్యంలో ఆయా చర్చ్‌ల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

కోరుకొల్లులో యూత్ క్రిస్మస్

పాలకోడేరు: కోరుకొల్లు యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఆదివారం యూత్ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరుకొల్లు విచారణ కర్త ఫాదర్ శౌరి హాజరై క్రీస్తు సందేశాన్ని అందించారు. పాస్టర్లు ఉండ్రాజవరపు రాంబాబు గాతల సొరి, గంగోలు ఆనందరావు, యూత్ సభ్యులు సన్నమండ్ర కృష్ణ ప్రసాద్, చదలవాడ రాజకుమార్, ఎజ్జల వంశీ, చదలవాడ నవీన్, రాపాక పండు పాల్గొన్నారు.

అమ్మవార్ల జాతరలు ప్రారంభం



దర్శిపర్రులో పూజలందుకుంటున్న పుంతలో ములసమ్మ అమ్మవారు

పెంటపాడు: నూతన సంవత్సరం పురస్కరించుకొని నియోజకవర్గంలో సందడి నెలకొంది. దర్శిపర్రు గ్రామ దేవత పుంతలో ముసలమ్మ ఆలయం వద్ద 5 రోజుల పాటు నిర్వహించనున్న జాతరను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బంధువుల హడా వుడి నెలకొంది. జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు.

పలు గ్రామాల్లో అమ్మవారి ఆలయాల వద్ద పూజలు

ఆకుతీగపాడులో గ్రామ దేవత ముత్యాలమ్మ ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక పూజలు చేసారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కోరిమిల్లిలో గ్రామ దేవత కట్లమ్మ అమ్మవారు, రావిపాడులో వెంకయ్యకాలువగట్టున వేంచేసియున్న ముళ్లమ్మ అమ్మవార్ల ఆలయాలను ఉత్సవాలకు ముస్తాబు చేసారు. అలంపురంలో రజకచెరువు వద్ద ముళ్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. జట్లపాలెం పారుపల్లి అమ్మవారు, పెంటపాడులో గ్రామదేవతలైన పెంట్లమ్మ అమ్మవారు, పుంతలోముసలమ్మ అమ్మవారి ఆలయం, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాల వద్ద ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పలువురికి అభినందన

నూతన సంవత్సరం పురస్కరించుకొని మండలంలో పలువురు గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులకు కార్యకర్తలు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానాలు చేసారు. జట్లపాలెంలో పార్టీ బీసీ సంఘ నాయకులు కట్టుబోయిన కృష్ణప్రసాద్, ఆకుతీగపాడులో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, ప్రత్తిపాడులో పార్టీ సీనియర్ నాయకులు వీర్ల గోవింద్, కోరిమిల్లిలో మాజీ సర్పంచ్ వల్లూరి బ్రహ్మానందం, మీనవిల్లూరులో సర్పంచ్ దంపతులు చింతపల్లి లక్ష్మి, శ్రీనివాసరావు, పెంటపాడులో పార్టీ జిల్లా కార్యదర్శి నల్లమిల్లి విజయానందరెడ్డి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉపసర్పంచ్ కొవ్వూరి భాస్కరరెడ్డి తదితరులను ఆయా గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

పుంతలో ముసలమ్మ ఆలయంలో విశేష పూజలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని సీతారాంపేట-కొబ్బరితోటలో వేంచేసియున్న పుంతలో ముసలమ్మ తల్లి 40వ వార్షిక మహోత్సవాలు సందర్భంగా యువఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, భక్తులు లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు రాజా త్రినాథ్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈతకోట తాతాజీ, నరిసే సోమేశ్వరరావు, అయినం బాలకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీవోసీ నిధులను కార్మిక సంక్షేమానికి వెచ్చించాలి



జగన్నాథపురంలో సమావేశంలో మాట్లాడుతున్న ఇఫ్టూ జిల్లా నాయకుడు మామిడి దానవరప్రసాద్

తాడేపల్లిగూడెం రూరల్: కార్మికుల సంక్షేమానికి బీవోసీ బోర్డు నిధులను వెచ్చించాలని ఇఫ్టూ జిల్లా నాయకుడు మామిడి దానవరప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని జగన్నాథపురంలో ప్రగతిశీల భవన నిర్మాణకార్మిక సంఘం (ఇఫ్టూ) జనరల్‌బాడీ సమావేశం తులా దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మామిడి దానవరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఏడు నెలల నుంచి ఏ విధమైన గృహ రుణాలు ఇవ్వకపోవడంతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక అర్ధాకలితో జీవిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం ఇచ్చే ఇళ్లకు రుణం వెంటనే మంజూరు చేయాలని, బిల్డింగ్ మెటీరియల్ రేట్లు తగ్గించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, 60 ఏళ్లు దాటిన భవన నిర్మాణ కార్మికులకు బీవోసీ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.సత్తిపండు, నీలం సత్తిబాబు, టి.సురేష్, తోట సూర్యనారాయణ, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ధనరాజు, రాంబాబు, కృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్మిక చైతన్య యాత్ర జాతరకు స్వాగతం

తాడేపల్లిగూడెం (టీఓసీ): భీమవరంలో నిర్వహించనున్న సీఐటీయూ 16వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర కార్మిక చైతన్య యాత్ర జాత ఇచ్ఛాపురంలో డిసెంబర్ 28న ప్రారంభం కాగా చైతన్య యాత్ర జాత ఆదివారం తాడేపల్లిగూడెం పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రకు సీఐటీయూ పట్టణ నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరశింగరావు, ఉపాధ్యక్షురాలు బేబీరాణిలు మాట్లాడారు. కర్రి నాగేశ్వరరావు, కరెడ్ల రామకృష్ణ, ఎస్.రమణారావు, జవ్వాది శ్రీను, చిటికిన రాము, పైడియ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.